తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
మంగళవారం
16 డిసెంబర్ 2025
పేజీలు : 08



# గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణ పనుల్లో కదలిక

- 2019లో మొదలైన సర్వే
- కుంటి నడకన సాగుతున్న పనులు
- ఎదురుచూపులతోనే ఏళ్లు గడుస్తున్న వైనం

గ్రీన్ ఫీల్డ్ కారిడార్ హైవే నిర్మాణ పనుల్లో కదలిక వచ్చింది.. పనులు కుంటినడకన సాగుతున్నాయి.. 2019లో సర్వే పనులు మొదలు కాగా పరిహారం చెల్లింపు విషయంలో అధికారులు తాత్సారం చేశారు.. ఎట్టకేలకు భూమి కోల్పోతున్న రైతులు పరిహారం అందించడం కొలిక్కి రావడంతో పనులు ప్రారంభమయ్యాయి.. ప్రస్తుతం ఆ పనులు నత్తనడకన సాగుతుండడంతో రోడ్డు నిర్మాణానికి ఇంకా ఎన్ని ఏళ్లు పడుతుందోనని ఈ ప్రాంత వాసులు ముక్కున వేలేసుకుంటున్నారు..

*జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):*

### ఆరేళ్లు గడిచినా ఆరంభంలోనే పనులు

గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి ఆరేళ్లు గడిచినా పనులు ఆరంభ దశలోనే ఉన్నాయి. గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి గాను ఆయా జిల్లాలో భూసేకరణపై అధికారులు 2019లో సర్వే పనులు చేపట్టారు. నాగ్ పూర్ నుండి విజయవాడ వరకు గల హైవేకు కలిపేందుకు గాను మార్గమధ్యంలోని వరంగల్ నుంచి మంచిర్యాల వరకు గ్రీన్ ఫీల్డ్ కారిడార్ హైవే నిర్మాణానికి కసరత్తు ప్రారంభించడం జరిగింది. ఇందులో భాగంగా వరంగల్ నుండీ మంచిర్యాల జిల్లా వరకు మొత్తం 112 కిలోమీటర్లకు గాను మంచిర్యాల జిల్లాలో 25.5 కి.మి, పెద్దపల్లి జిల్లాలో 38 కి.మి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 24.6 కి.మి, వరంగల్ జిల్లాలో 23.8 కి.మి మేర భూమిని అధికారులు గుర్తించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని టేకుమట్ల, చిట్యాల, మొగుళ్లపల్లి మండలాల్లోని 14 గ్రామాల్లో 24.6 కిలోమీటర్ల వరకు భూసేకరణ చేపట్టారు.



### పరిహారం విషయంలో ఆలస్యం

గత కొన్నేళ్లుగా పరిహారం విషయంలో రైతులు సందిగ్ధంలో ఉన్నారు. ఈ విషయంపై రైతులకు పలుమార్లు అధికారులు అవగాహన కల్పించగా, అందులో కొంతమంది రైతులు ముందుకు వచ్చారు. వారికి పరిహారం చెల్లించారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం ప్రభుత్వ ఆదేశానుసారం పరిహారం చెల్లించడం జరుగుతుందని, భూమి కోల్పోతున్న మిగతా రైతులు కూడా పరిహారం తీసుకోవాలని అప్పట్లో అధికారులు చెప్పగా రైతులు ససేమిరా అనడంతో పనుల్లో కదలిక లేకుండా పోయింది. ఆర్డీఓ స్థాయిలో రైతులు పరిహారం తీసుకున్న తరువాత, కలెక్టర్ కు అరేబిట్రేషన్ కోసం దరఖాస్తు చేసి మరింత పరిహారం పొందాలని, ఆర్డీఓ స్థాయిలో ఒక్కో ఎకరానికి రూ.3.5 లక్షల నుండి రూ.6.5 లక్షల వరకు ఉంటుందని, ఆ తరువాత కలెక్టర్ కు ధరఖాస్తు చేసుకుంటే రూ.21 లక్షల నుండి రూ.28 లక్షల వరకు పరిహారం వచ్చే అవకాశం ఉందని మిగతా 7లో..





## 3వ దశ గ్రామ పంచాయతీ ఎన్నికలకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలి

- ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు
- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

**నూగూర్ వెంకటాపురం డిసెంబర్ 15(జనం సాక్షి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మండల ప్రత్యేక అధికారి, తాసిల్దార్,ఎంపీడీవో, జోనల్ ఆఫీసర్స్,ఎంపీవో, ఆర్ ఓ లు, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థ ల సంపత్ రావుతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ..రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికలను పకడ్బందీగా, పారదర్శకంగా, నిబంధనలు పాటిస్తూ ఎన్నికల విధులు నిర్వహించాలని అన్నారు. అధికారుల ప్రతి ఒక్కరు తమకు కేటాయించిన బాధ్యతలను సమయానికి పూర్తి చేసి పోలింగ్ డే రోజున ఎలాంటి లోపాలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో ఎన్నికల సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని అన్నారు. అధికారులు విధులకు గైహాజరయితే చర్యలు తప్పవని



హెచ్చరించారు. పోలింగ్ సిబ్బంది చెక్ లిస్ట్ ప్రకారం ఓటింగ్ మెటీరియల్ క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని తెలిపారు. సర్పంచ్, వార్డు మెంబర్ బ్యాలెట్ పేపర్స్ క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణ కౌంటింగ్ పూర్తి అయిన వెంటనే సిబ్బంది జాగ్రత్తగా శీలు వేసి సామాగ్రిని డిపాజిట్ చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. సమస్యాత్మకమైన ప్రాంతాలలో సిగ్నల్ అందుబాటులో ఉన్న పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ద్వారా ఎన్నికల సరలిని పర్యవేక్షిస్తున్నామని, సిగ్నల్స్ అందుబాటులో లేని పోలింగ్ కేంద్రాల్లో వీడియోగ్రఫీ ద్వారా మిగతా 7లో..

## ఆత్మకూరును ఆదర్శంగా అభివృద్ధి చేసే అవకాశం నాకు ఇవ్వండి

- మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి తప్పుడు ఆరోపణలు మానుకోవాలి..
- పర్వతగిరి మహేశ్వరి... ఓడించేందుకు ఎన్ని కుట్రలు చేసినా బిఆర్ఎస్‌కు పరాభవం తప్పదు
- కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి

**ఆత్మకూరు, డిసెంబర్ 15 (జనం సాక్షి):** ఆత్మకూరు మండల కేంద్రాన్ని నియోజకవర్గ కేంద్రంతో పాటు తెలంగాణకే ఆదర్శంగా అభివృద్ధి చేసే అవకాశాన్ని ఆత్మకూరు ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థి పర్వతగిరి మహేశ్వరి- రాజు కు ఓటు వేసి నాకు ఇవ్వాలని కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి అన్నారు. సోమవారం ఆత్మకూరు ప్రచారంలో ఇనగాల మాట్లాడుతూ ఆత్మకూరు మండల కేంద్రానికి డబుల్ బెడ్ రూములు, రేషన్ కార్డులు ఇస్తామని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మోసం చేసిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. తప్పుడు ఆరోపణలు చేసే ముందు నువ్వు చేసిన తప్పులు ప్రజలకు చేసిన మోసాలను గుర్తుంచుకోవాలని కుడా చైర్మన్ హితవు పలికారు.



మహిళల ముందు ఆత్మకూరు గ్రామ ప్రజలను అవమానపరిచే విధంగా సిగ్గు, శరం అని మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని ప్రశ్నించారు. ప్రజలు గుణపాఠం చెప్పినా కూడా నీలో మార్పు రాలేదని మహిళలను గౌరవించడం నేర్చుకోమని కూడా చైర్మన్ ఇనగాల అన్నారు. ఆత్మకూరు మండల కేంద్రానికి ప్రభుత్వం నిధులతో పాటు కూడా నిధులు కూడా తీసుకొచ్చి ఆదర్శంగా అభివృద్ధి చేసే బాధ్యత నాదేనని వెంకట్రాంరెడ్డి ఆత్మకూరు ప్రజలకు భరోసా ఇచ్చారు. 24 గంటలు ఆత్మకూరు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు మిగతా 7లో..

## దంతన్ పల్లి గ్రామ చరిత్రలోనే మొదటి మైనార్టీ ఉప సర్పంచ్ ముబీన్



**నెరడిగొండ డిసెంబర్15(జనంసాక్షి):**మొదటి విడతలో జరిగిన స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో ఉట్నూర్ మండలంలోని దంతన్ పల్లి గ్రామ ఉప సర్పంచ్ గా ఎన్నికైన మొహమ్మద్ ముబీన్ ను సోమవారం రోజున బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా నాయకులు మజర్ శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మజర్ మాట్లాడుతూ దంతన్ పల్లి గ్రామ చరిత్రలోనే మొట్ట మొదటి సారిగా మైనార్టీ ఉప సర్పంచ్ కావడం గొప్ప విషయమని,ఇది మైనార్టీలు గర్వపడే విషయమని అన్నారు.400 ఓట్లు గల దంతన్ పల్లి గ్రామంలో ఎన్నో ఏండ్ల నుంచి మైనార్టీలకు అవకాశం రాలేదని,గొప్ప అవకాశాన్ని కల్పించుకునిముబీన్ చరిత్ర సృష్టించారని అభినందించారు.

## అడెల్లి అమ్మవారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్



**సారంగాపూర్,, డిసెంబర్ 15(జనం సాక్షి)**నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం లో ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైనటువంటి శ్రీ మహా అడెల్లి పోచమ్మ అమ్మవారిని సోమవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు. తమ కూతురు జన్మదిన సందర్భంగా ఆలయానికి వచ్చారు. ఆలయ అర్చకులు శ్రీనివాస శర్మ ప్రతిక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దంపతులకు ఆలయ చైర్మన్ సింగం భోజ గౌడ్, ఆలయ ఈవో భూమయ్య శాలువతో సన్మానించి ఆహ్వానించారు. వీరితోపాటు ఎమ్మార్వో సంధ్యారాణి, ఎంపీడీవో లక్ష్మీ కాంతారావు, ఆలయ సీనియర్ అసిస్టెంట్ ఏ రాజేష్, ఆలయ సిబ్బంది ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి 30 వేల ఆర్థిక సహాయం



**స్టేషన్ ఘన్ పూర్, డిసెంబర్ 15 ( జనం సాక్షి ) :**చిల్పూర్ మండలంలోని ఫతేపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని లూనావత్ తండా కు చెందిన గూగులోత్ మధు నాయక్ రెండు రోజుల క్రితం విద్యుత్ ఘాతం తో మృతి చెందడం జరిగింది. మృతుడి కుటుంబాన్ని సోమవారం గ్రామ సర్పంచ్ గూగులోతు లక్ష్మీ ఉమ్లా నాయక్,ఫతేపూర్ యువసేన సభ్యుడు బాపు నాయక్ పరామర్శించారు. అనంతరం యూత్ సభ్యుల ప్రోత్సా హంతో వాట్సాప్ మాధ్యమిక ద్వారా బాధిత కుటుం బానికి అండగా,అంత్యక్రియలు గాను ఆర్థిక సహాయం వచ్చిన 30వేల రూపాయలను సర్పంచ్,సభ్యుల ఆధ్వ ర్యంలో మృతుడి భార్యకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గూగులోతు లక్ష్మీ ఉమ్లా నాయక్,ఫతేపూర్ యువసేనసభ్యుడు బాపు నాయక్, మాజీ సర్పంచ్ రూప్లా నాయక్, యూత్ సభ్యుడు వినయ్, రఘు పతి, బిక్షపతి, కుమారి, బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం చేరుకున్న గోదావరి పరిక్రమణ యాత్ర



**కాళేశ్వరం , డిసెంబర్ 16 , ( జనం సాక్షి)** గోదావరి నది పరిక్రమణ యాత్రలో భాగంగా ఉత్తరప్రదేశ్ కు చెందిన పరమ పూజ్య మలుక్ పీఠాదీశ్వర్ శ్రీ జగద్ గురుదావరాచార్య స్వామి రాజేంద్ర దాస్ జి మహారాజ్ బృందావన్ సుమారు 600 మంది సాధువులతో ఆదివారం రాత్రి జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని పవిత్ర పుణ్యక్షేత్రం కాళేశ్వరం చేరుకున్నారు. వారికి ఆలయ అధికారులు వసతి గృహాలలో బస సదుపాయం ఏర్పాటు చేశారు. సోమవారం ఉదయం ఆ సాధువులు త్రివేణి సంగమంలో పవిత్ర స్నానమాచరించి శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి ఆలయం లో అభిషేకం నిర్వహించారు.వారికి ముందుగా ఆలయ అధికారులు, అర్చకులు రాజగోపురం వద్ద పూర్ణకుంభము తో స్వాగతం పలికారు. స్వామి వారికి అభిషేకం, అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం వారికి మహా ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేసారు. అనంతరం స్వామి జీ కాళేశ్వర క్షేత్రం విశిష్టత గురించి సరస్వతి పుష్కరాల గురించి భక్తులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎస్ మహేష్ , భక్తులు, కాళేశ్వర గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం డీ ఎస్ పి సూర్య నారాయణ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

# మద్యం సేవించి వాహనం నడపటం క్షేమం కాదు

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




**వరంగల్ బ్యూరో, డిసెంబర్ 15 (జనం సాక్షి)**వాహనదారులు మద్యం సేవించి వాహనం నడపటం ద్వారా మీకు, మీ కుటుంబానికి క్షేమకరం కాదని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ హితవు చేసారు. మద్యం సేవించి వాహనం నడపటం ద్వారా జరిగే రోడ్డు ప్రమాదాలతో పాటు, ఈ ప్రమాదాల కారణంగా ఇరువైపు కుటుంబాలు రోడ్డున పడటమే కాకుండా రోడ్డు ప్రమాదాల కారణంగా క్షతగాత్రులుగా మారటంతో కాదు, మరి కొద్ది మంది అంగవైకల్యంతో ఎంతో మంది వాహనదారులు, సాధరణ ప్రజలు జీవన పోరాటం చేస్తున్నారని పోలీస్ కమికషనర్ వెల్లడిరచారు. ఇలాంటి రోడ్డు ప్రమాదాల నివారణకై వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రత్యేక చర్యలు తీసుకొబడుతోందని. ఇందుకోని వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అన్ని పోలీస్ స్టేషన్ల ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టడం జరుగుతోందని, ఈ తనిఖీల్లో పట్టుబడిన వాహనదారులపై కేసులు నమోదు చేయడం చేయడంతో పాటు వారిని కోర్టులో హాజర్‌పర్చడం ద్వారా న్యాయమూర్తి వారికి జైలు శిక్ష లేదా జరిమాన విధించబడుతోందని.రోడ్డు ప్రమాదాల నివారణకై తీసుకుంటున్న చర్యల్లో భాగంగా పోలీసులు గత వారం ట్రై సిటి పరిదిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో నమోద్కెన మొత్తం 437 కేసుల్లో కోర్టు 1,58,200/%-% రూపాయల జరిమానా విధించడగా, 24 మంది కోర్టు జైలు శిక్ష విధించడం జరిగింది. ఇందులో వరంగల్ ట్రాఫిక్ పరిధిలో నమోద్కెన 158 కేసుల్లో 14 మంది జైలు శిక్ష విధించగా, 72,900/%-% రూపాయలు జరిమానా విధించడం జరిగింది. ఇదే విధంగా కాజీపేట పరిధిలో 142 కేసుల్లో 9మందికి జైలు శిక్ష, మిగితా కేసుల్లో 79,500/%-% జరిమానా, హన్మకొండ ట్రాఫిక్ పరిధిలో 137 కేసులకు గాను 5,800/%-% జరిమానాతో పాటు ఒక్కరి మాత్రమే జైలు శిక్ష విధించడం జరిగిందని వరంగల్ పోలీస్ కమిషనర్ వెల్లడిరచారు. ఇకన్కెనా వాహనదారులు తమ కుటుంబాలను దృష్టిలో వుంచుకోని మద్యం సేవించి వాహనం నడపోద్దని, ఇలాంటి చర్యలకు పాల్పడితే జైలు జీవితం తప్పదని పోలీస్ కమిషనర్ వాహనదారులను హెచ్చరించారు.

## 20,21 తేదీలలో ఫోటో గ్రాఫర్స్ గోల్డెన్ జాబ్లీ వేడుకలు




**హనుమకొండ ప్రతినిధి డిసెంబర్ 15 (జనం సాక్షి) :** ఈ నెల 20,21 తేదీలలో ఫోటో గ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్ సంఘం గోల్డెన్ జాబ్లీ వేడుకలు హనుమకొండలో నిర్వహిస్తున్నట్లు ఫోటో, వీడియో గ్రాఫర్స్‌సంఘం జిల్లా అధ్యక్షుడు గాదె లింగమూర్తి తెలిపారు. హనుమకొండ బాలసముద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా ఫోటోవీ డియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్1976న హన్మకొండ టౌన్ హాల్ లో అప్పటి వరంగల్ జిల్లా కలెక్టర్ సమర్ జిత్ రే చేతుల మీదుగా ఆరంభిం చబడింద ని,ఫౌండర్ అధ్యక్షులుగా పరమేశ్వర్ సింగ్, ప్రధాన కార్యదర్శిగా జయప్రకాశ్, కోశాధికారిగా ఆరోగ్యం నియమితు లయ్యారని తెలిపారు. అప్పటి ఫోటోగ్రఫీ ముడిసరుకులు కొరత ఉన్నప్పుడు హిందుస్తాన్ ఫోటో ఫీల్మ్ డిపో నుండి రేషన్ పద్దతిలో ఫోటోగ్రాఫర్లకు పేపర్, రీల్స్, కెమికల్స్ ఇప్పించబడిందని,అప్పటి కార్మికశాఖ మంత్రి బి. వెంటస్వామిని ఆహ్వానించి జిల్లా సంఘం సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, ఆనాటి నుండి వరంగల్ వచ్చిన ప్రతి కలెక్టర్ కు తమ నమస్యలు కమ్యూనిటీ హాల్ గురించి జోహరి, ఏపీవిఎస్ శర్మ, సంకజద్వేవేది, బి వెంకటేశం, రాజేంద్రానింజే, ప్రభాకర్ రెడ్డి, రాంగోపాల్ లకు, అలాగే స్థానిక శాసన సభ్యులకు, మంత్రులకు సమస్యలు వివరించామన్నారు. 2002 లో తాము కార్యవర్గంగా వచ్చి సామాజిక కార్యక్రమాలు అయిన బ్లడ్ డొనేషన్, ఐ చెకప్, హరితహారం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, ఇప్పుడు తమ సంఘంలో 1900 మంది శాశ్వత సభ్యులు ఉన్నారని, చేరిన ఏ సభ్యుడు అయినా మృతి చెందితే తక్షణమే రూ. 60,000లు అందిస్తున్నామన్నారు. రాష్ట్ర సంఘం ఏర్పాటుచేసిన కుటుంబ భరోసా స్కీమ్ లో రాష్ట్ర వ్యాపితంగా ఉన్న 33 జిల్లాల నుండి 18000 మందిని చేర్పించినామని,ఏ సభ్యుడైనా మృతి చెందితే 1,70,000 రూపాయలు అందిస్తుందన్నారు. ఈ గోల్డెన్ జూబ్లీ సందర్భంగా మహిళలకు షటిల్, క్యారం, మూజికల్ చైర్, మగ వారికి క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేసామని, ఆల్ ఇండియా ఫోటో కాంటెస్ట్ పెట్టామని, మన జిల్లాలోని సభ్యులకు వెడ్డింగ్ ఫోటోగ్రఫీ కాంపిటిషన్ పెట్టామని తెలిపారు.ఈనెల 20,21వ తేది లలో కాళోజీ కళాక్షేత్రం హన్మకొండ లో జరుగు గోల్డెన్ జాబ్లీ వేడుకలకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల కమిటిలను,రాష్ట్ర కమిటి, సౌత్ ఇండియా కమిటి లకు ఆహ్వానం పంపామని, ఉమ్మడి వరంగల్ జిల్లా లోని శాశ్వత సభ్యులు అందరు పాల్గోని విజయవంతం చేయాలని కోరుతున్నామన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి పెరుమాండ్ల దయాకర్, కోశాధికారి వెన్నం సత్యనారాయణ, వాసుదేవ రావు, సూరిబాబు, రమేష్, దిలీప్, సర్వేశ్వర్, సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయాధారిత పరిశ్రమలు గ్రామీణ ఆర్థికాభివృద్ధికి కీలకం



**రేగొండ,డిసెంబర్ 15(జనం సాక్షి):**వ్యవసాయాధారిత పరిశ్రమలు గ్రామీణ ఆర్థికాభివృద్ధికి కీలకమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.సోమవారం మండలంలోని భాగిర్థిపేట క్రాస్ రోడ్డులో ఎస్ బి ఐ భూపాలపల్లి వారి సహకారంతో ఏర్పాటు చేసిన శ్రీ వీరభద్ర రైస్ ఇండస్ట్రీస్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...రైతులు పండించిన ధాన్యానికి సరైన గిట్టుబాటు ధర లభించాలంటే ఇలాంటి పరిశ్రమలు మరింతగా అవసరమన్నారు. ఈ రైస్ మిల్ ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, రైతులకు రవాణా ఖర్చులు తగ్గి లాభం చేకూరుతుందని ఎమ్మెల్యే తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పరిశ్రమల అభివృద్ధికి అనుకూల విధానాలు అమలు చేస్తోందని, స్థానిక పెట్టుబడిదారులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట రామన్నగూడెం గ్రామ సర్పంచ్ గుగులోత్ రవళిక – వీరూ నాయక్,వెంకటస్వామి,షబీర్ అలీ,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఓటు హక్కు ప్రాముఖ్యత పై అవగాహన




**చెన్నారావుపేట, డిసెంబర్ 15 (జనం సాక్షి):** మండలంలోని కోనాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఓటు హక్కు ప్రాముఖ్యతపై సహ చట్టం ఆధ్వర్యంలో సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. చెన్నారావుపేట మండలంలో స్థానిక మూడో విడత సర్పంచ్ ఎన్నికల సందర్భంగా సమాచార హక్కు రక్షణ చట్టం 2005 వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కళ్లెపు ప్రణీత్ పాఠశాల విద్యార్థులకు ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులు ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన కలిగి ఉండాలని, కుటుంబ సభ్యులు రేపు జరగబోయే సర్పంచ్ ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును సద్వినియోగపరచుకునేలా విద్యార్థులు ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరించాలని కోరారు. ఈ సందర్భంగా సమాచార హక్కు రక్షణ చట్టం 2005 వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కళ్లెపు ప్రణీత్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ పరంగా వచ్చినటువంటి ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా సద్వినియోగ పరచుకోవాలని కోరారు. ఓటు హక్కు సద్వినియోగంలో పలు సందర్భాల్లో ఒక్క ఓటు కూడా ఫలితాలను మారుస్తాయని కావున 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఓటరు తమ ఓటు హక్కును సద్వినియోపరచుకోవాలన్నారు. గ్రామాల్లో ఓటుకు నోటు, మద్యం వంటి అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయి కావున విద్యార్థులు ఇలాంటి వాటిని వ్యతిరేకిస్తూ గ్రామస్తులను అవగాహన కల్పించాలని కోరారు. సహ చట్టం వరంగల్ జిల్లా మీడియా కన్వీనర్ కళ్లెపు గణేష్ మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందాలంటే ముందు గ్రామం అభివృద్ధి చెందాలి అలాంటి గ్రామం అభివృద్ధి చెందాలంటే చదువుకున్న ప్రతి విద్యార్థి ఓటు హక్కు ప్రాముఖ్యత గురించి తెలుసుకొని గ్రామంలోని నిరక్షరాసులకు, వృద్ధులకు, తల్లిదండ్రులకు, గ్రామస్తులకు ఓటు హక్కు ప్రాముఖ్యతను అర్థమయ్యేలా వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాదగిరి, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రైవేటు ఆసుపత్రుల దోపిడీని అరికట్టాలి

**ఆరోగ్య శ్రీ పేషెంట్ల వద్ద అదనపు వసూళ్లు ఆపాలి**

**ఆసుపత్రుల ఫీజలలో హేతుబద్ధీకరణ ఉండాలి**

**ప్రైవేటు దోపిడీపై సీపీఐ, ప్రజాసంఘాల ఆద్వర్యంలో ఉద్యమం**




**హనుమకొండ ప్రతినిధి డిసెంబర్ 15 (జనం సాక్షి ) :**ప్రైవేటు ఆసుపత్రులలో వైద్య ఖర్చు పై నియంత్రణ కొరవడిందని, వైద్యం పేరుతో అడ్డూ అదుపూ లేకుండా దోపిడీ కొనసాగుతున్నదని సీపీఐ నాయకులు తెలిపారు. సోమవారం హనుమకొండ బాలసముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏదునూరి వెంకట్రాజం, బీకేఎంయూ జిల్లా కార్యదర్శి కర్రె లక్ష్మణ్,ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు వేల్పుల సారంగపాణి,జిల్లా కార్యవర్గ సభ్యులు కొట్టెపాక రవి, నాయకులు అలువాల రాజు, దొమ్మాటి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తర తెలంగాణలో హనుమకొండ పట్టణం వైద్యానికి ఒక హబ్ గా మారిందని,ప్రతి ఏటా ఇక్కడి ప్రజలు వెయ్యి కోట్లకు పైగా ఇక్కడ వైద్యానికి ఖర్చు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ వైద్యం సరిగా అందక పేదలు ప్రైవేటు వైద్యం కోసం లక్షలు ఖర్చు చేస్తున్నారని, ఆరోగ్య శ్రీ కింద చేస్తున్న వైద్యానికి కూడా అదనపు వసూళ్లు చేస్తున్నారని అన్నారు. ఒక్కో జబ్బుకు ఒక్కో ఆసుపత్రులో ఒక్కో రేటు వసూలు చేస్తున్నారని, ఐసీయూ బెడ్ చార్జీలలో కూడా తీవ్ర వ్యత్యాసం ఉందని అన్నారు. ప్రైవేటు ఆసుపత్రులలో దోపిడీని అరికట్టాల్సిన జిల్లా అధికార యంత్రాంగం, పోలీసు వ్యవస్థ ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాల చేతుల్లోకి వెళ్లాయన్నారు. రోగ నిర్ధారణ కేంద్రాలైన ప్రైవేటు ల్యాబ్ లు, డయాగ్నొస్టిక్ కేంద్రాలు విచ్చలవిడిగా దోచుకుంటున్నాయని, అనుమతి లేని కేంద్రాలను తక్షణమే మూసి వేయాలని డిమాండ్ చేశారు. అనేక ఆసుపత్రులలో పార్కింగ్ సౌకర్యం, ఇతర అనుమతులు కూడా లేవని, తనిఖీలు జరగవని, ఆసుపత్రులలో రాసిన మందులు బయట దొరకవని తెలిపారు. ప్రైవేటు ఆసుపత్రులలో ఫీజుల దోపిడీని అరికట్టే వరకూ సీపీఐ, ప్రజా సంఘాల ఆద్వర్యంలో పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఆసుపత్రులలో వైద్యం ఖర్చుపై హేతుబద్ధీకరణ లేకుండా పోయిందని, ఏ రోగానికి ఎంత ఖర్చు అవుతుందో స్పష్టత లోపించిందని అన్నారు. ఇటీవల ఒక ప్రైవేటు ఆసుపత్రిలో టాగూర్ సినిమాలో మాదిరిగా చనిపోయిన వ్యక్తికి వైద్యం అందించి లక్షల రూపాయల డబ్బును గుంజారని, దీనిపై నిలదీసిన వారిని బెదిరింపులకు గురి చేశారని, ఇలాంటి ఘటనలు జిల్లాలో తరచుగా జరుగుతున్నా ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకోవటం లేదన్నారు. తాము ఇటీవల కాలంలో సీపీఐ ప్రతినిధి బృందంగా ప్రైవేటు ఆసుపత్రులపై సర్వే నిర్వహించామని, దానిలో విస్తుపోయే నిజాలు వెలుగులోనికి వచ్చాయన్నారు. ప్రైవేటు ఆసుపత్రులు చేస్తున్న దోపిడీపై తాము జిల్లా కలెక్టర్, ఇతర అధికారుల దృష్టికి తీసుకెళ్లామని అన్నారు.రానున్న రోజులలో అన్ని పార్టీలు, ప్రజా సంఘాలను, సామాజిక సంఘాలను కలుపుకుని దీనిపై ఆందోళన పోరాటాలను నిర్వహిస్తామని తెలిపారు.

# వైభవంగా అయ్యప్ప ఇరుముడి మహోత్సవం



**మంగపేట డిసెంబర్ 15 (జనంసాక్షి)**మండలంలోని చెరుపల్లి గ్రామంలోని అయ్యప్ప స్వాములు సోమవారం మండల దీక్షను పూర్తి చేసుకున్న సందర్భంగా ఇరుముడి కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప మాలదారులు స్థానిక శ్రీ కోదండ రామాలయంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. 41 రోజుల పాటు మండల దీక్షలో నియమ, నిష్టలతో కఠిన దీక్షలు చేసిన స్వాములు తమ కుటీరంలో ప్రతి రోజు ఉదయం, సాయంత్రం వేళల్లో పూజలు నిర్వహించిన అయ్యప్పలు సోమవారం ఉదయం స్వామియే శరణమయ్యప్ప అంటూ శరణు ఘోష చేస్తూ భక్తి పరవశం నడుమ వైభవముగా 21 మదికి ఇరుముడి కార్యక్రమాన్ని కొనసాగించారు. ఆ కుటీరం గురుస్వామి అచ్చె రవి స్వామి పర్యవేక్షణలో వరంగల్ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి తనయుడు గణపతి శర్మ గురుస్వామి చేతులు మీదుగా అయ్యప్ప మాల దారులకు ఇరుముడులు కట్టారు. ఇరుముడి కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన బంధువులు,మిత్రులతో ఆలయం ప్రాంగణ అధ్యాత్మిక శోభతో కోలాహలంగా మారింది. అనంతరం అయ్యప్ప స్వాములు గ్రామం పురవీధుల్లో నగర సంకీర్తన చేసి అనంతరం శబరి యాత్రకై బయలుదేరారు.

## చిన్న తాండ్రపాడు సర్పంచ్ మహేశ్వరమ్మ W/ సుధాకర్ గౌడ్



**డిసెంబర్15(జనం సాక్షి): %-**గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ బలపరిచిన అభ్యర్థి.. చిన్న తాండ్రపాడు సర్పంచ్ మహేశ్వరమ్మ %w%/ సుధాకర్ గౌడ్ గారికి 1707 ఓట్ల మెజార్టీ గెలుపు కొరకు సహకరించినందుకు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.. కాంగ్రెస్‌వారి గెలుపు కోసం అహర్నిశలు కష్టపడ్డ చిన్న తాండ్రపాడు గ్రామ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు చెప్పడం జరిగింది. నీవు కష్ట పడ్డ కష్టమే నిన్ను గెలుపించింది. సుధాకర్ మామ పగలు రాత్రి మధ్యాహ్నం లేకుండ ప్రజల కోసం సహాయం చేసావ్ మనుషులు ప్రాణాలను కాపాడవ్ ని వొంతు గా చేసావ్ నీవు ఎన్నో రోడ్ల మీద ఉన్న గుంతలని సమానంగా చేసావ్ అదే విధంగా ని గుణం వెండి బంగారం లాంటిది. ఇప్పుడు ఉండే జానరేషన్ లొ పిల్లలు పెద్దలు చిన్నలు ఇక ఎవరు అయినా కావొచ్చు ఏది మీద వేసుకొని చేయరు మీకు ఎన్ని పనులు ఉన్న మీ సమయాన్ని బయట ప్రజల కోసం అదే విధంగా చుట్టూ పక్కల ప్రజలు గ్రామాలు కుడా అందరూ మన వల్లే అంటు చేసావ్ నువ్వు సర్పంచ్ కావడం ఈ గ్రామనకి ఎంతో అభినందనియమం మీ మొహం లొ చీరనవ్వు ఎల్లా వేళల ఉండాలి అని మనసుపూర్తిగా కోరుకుంటూ నేను రాసిన టటువంటే ప్రేమ తో ఇష్టంతో రాసాను తప్పు ఉంట్టే క్షమించండి గ్రామ ప్రజలు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నీరుకుళ్ళలో పర్యటించిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**ఆత్మకూర్, డిసెంబర్ 15 (జనం సాక్షి):** పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామంలో సోమవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పర్యటించారు. బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి తడక నీరజ- శ్రీనివాస్ గౌడ్ గెలుపు కోసం ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశంలో పాల్గొన్నారు. ధర్మారెడ్డి మాట్లాడుతూ నీరుకుళ్ళ లో బి ఆర్ ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తడక నీరజ–శ్రీనివాస్ గౌడ్ బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. తెలంగాణ ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, పెన్షన్ల పెంపు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, డబుల్ బెడ్ రూమ్, రైతు రుణమాఫీ అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చిన కేసీఆర్ నీ చూసి గ్రామాలలో ఓటు వెయ్యాలని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఓటర్లను విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు మండ సంజీవ్, పెరుమాండ్ల మహేందర్, పెరుమాండ్ల మల్లికార్జున్, తాటికొండ శోభన్, తాటికొండ సమ్మయ్య, తాటికొండ నారాయణ, మాజీ సర్పంచ్ అర్షం బలరాం, ఆత్మకూర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కాకాని శ్రీధర్, బి ఆర్ ఎస్ నాయకులు వంగేటి వేణు, అంకతి సదయ్య, పిట్టల ప్రభాకర్, పిట్టల సూరయ్య, అర్షం మధుకర్, కార్యకర్తలు, యూత్ నాయకులు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు మహాసభలను జయప్రదం చేయండి




**నడికూడ డిసెంబర్ 15 (జనం సాక్షి):** ఈనెల 31 నుండి జనవరి 4 వరకు జరగనున్న సిఐటియు 18 అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు మండల కన్వీనర్ పల్లె రామన్న పిలుపునిచ్చారు. సోమవారం రోజున నడికూడ మండల కేంద్రంలో సిఐటియు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామన్న మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చి కార్మికులను యజమానులకు కట్టు బానిసల్లాగా మారుస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు కనీస వేతనం ఉద్యోగ భద్రత యూనియన్ పెట్టుకోవడానికి హక్కు బేరసారాలు ఆడే హక్కు లేకుండా చేస్తుందని ఆయన విమర్శించారు. రాబోయే రోజులలో కార్మికుల కు నష్టం చేసే విధానాలను చర్చించి ఈ మహాసభలలో భవిష్యత్ కార్యాచరణ రూపొందించబోతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో హమాలి ప్రెసిడెంట్ పోచం పల్లి రవీందర్, కొడరి రమేష్, కామాద్రి వీరస్వామి, సంఘ నాయకులు పాల్గొన్నారు.

# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా

## రాయపర్తి సర్పంచ్ అభ్యర్థి మార్త బిక్షపతి



**నడికూడ, డిసెంబర్ 15 (జనం సాక్షి):** పరకాల నియోజకవర్గం నడికూడ మండలం రాయపర్తి గ్రామ సర్పంచ్ గా తనను గెలిపిస్తే పార్టీలకతీతంగా అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తానని సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మార్త బిక్షపతి అన్నారు. సోమవారం రోజున ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్త బిక్షపతి మాట్లాడుతూ పాలకుడిగా కాక సేవకుడిగా గ్రామ ప్రజల ముందుకు వెళుతున్నానని తనను ఆశీర్వదిస్తే గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను పక్షపాతం లేకుండా అర్హులైన వారికి అందజేస్తానని, పాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచి గ్రామ అభివృద్ధికి తోడ్పడుతానని అన్నారు. యువత, మహిళలు, రైతుల సమస్యలు పరిష్కరించి వారి అభివృద్ధికి తోడ్పడుతానని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలకు సేవ చేయడం బాధ్యతగా భావించి వారి ఆరోగ్యం, భద్రతకు కృషి చేస్తానని తెలిపారు. ఈనెల 17న జరిగే సర్పంచ్ ఎన్నికలలో కత్తెర గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# ఓటరు అవగాహన ర్యాలీ



**చెన్నారావుపేట, డిసెంబర్ 15 (జనం సాక్షి):** మండల కేంద్రంలో ఓటరు అవగాహన ర్యాలీని నిర్వహించారు. సోమవారం మండల కేంద్రంలో ఆశాజ్యోతి మండల సమైక్య ఆధ్వర్యంలో మహిళలు ర్యాలీని నిర్వహించి ప్రధాన కూడలిలో ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. తమ ఓటు హక్కును డబ్బు మద్యం కు అమ్ముకోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ, తహసిల్దార్ మహమ్మద్ ఆబిద్ అలీ, ఎంపీడీవో వెంకట శివానంద్, ఎస్సై రాజేష్ రెడ్డి, డిపిఎం శంకర్, ఏపిఎం తిలక్ కుమార్, సీసీలు సుజాత, మంజుల, బాబు, ఎంఎస్ఎ రజిత, మండల సమైక్య కార్యదర్శి కవిత, వివోఏలు ఆమని, సుధా, మంజుల, కోమల, కుమార్, రమేష్, సుజాత, మహేందర్, శ్రీనివాస్, విజేందర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామాభివృద్ధికి కృషి చేయాలి.. కుచాడీ శ్రీహరి రావ్



**నిర్మల్ బ్యూరో, డిసెంబర్15, (జనంసాక్షి)** గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన నూతన సర్పంచులు గ్రామ అభివృద్ధి కోసం కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ నిర్మల్ నియోజకవర్గం ఇంచార్జ్ కూచాడి శ్రీహరి రావు అన్నారు. రెండవ విడత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచి విజయం సాధించిన సోన్ మండలం సోన్ గ్రామ సర్పంచ్ గా గెలిచిన అంపోలి వనజ కృష్ణ ప్రసాద్ రెడ్డి, పాక్ పట్ల ఎల్ చల్ శ్రీలత రమేష్ రెడ్డి, కూచన్ పల్లి అంకం సుమలత, సిద్దలకుంట సతీష్ రెడ్డి, కద్తాల్ గుర్రం రాము, దిలావర్పూర్ మండల కేంద్ర గ్రామ సర్పంచ్ గా గెలిచిన పాల్దే అక్షర అనిల్, నర్సాపూర్ మండల కేంద్ర గ్రామం సర్పంచ్ గా గెలిచిన ఇంద్రకరణ్ రెడ్డి, మామడ మండలం దిమ్మదుర్తి గ్రామ సర్పంచ్ గా గెలిచిన లక్ష్మణ్, సారంగాపూర్ మండలం కేంద్ర గ్రామ సర్పంచ్ భూమన్న, బోరిగాం సర్పంచ్ గోదావరి, మలక్ చించోలి సర్పంచ్ దాసరి లక్ష్మణ్, అనంతపేట సర్పంచ్ రాజేశ్వర్, వెంగ్వాపేట్ సర్పంచ్ విజయ్ లు సోమవారం శ్రీహరి రావుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీహరి రావు నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీంరెడ్డి, సారంగాపూర్ మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దశరథ్ రాజేశ్వర్, నాయకులు రమేష్, అంపోలి మురళి, కొంతం కాంతయ్య, తిరుకొవ్వెలా వినోద్, సాయి కుమార్, రాము, సప్పల రవి, వీరేందేర్, ఉమా మహేశ్వర్, అజీమ్, రమేష్ తదితరులున్నారు.

# సర్పంచ్ గా గెలిపించిన జమాల్ పురం గ్రామ ప్రజలు ధన్యవాదాలు



**పర్వతగిరి డిసెంబర్ 15: (జనం సాక్షి)** పర్వతగిరి మండలం జమాల్ పురం గ్రామంలో గత ఇరవై ఐదు సంవత్సరాలనుండి అధికారంలో ఉన్నా - లేకున్నా, ప్రతిపక్ష బీ ఆర్ ఎస్ పార్టీ ముసుగులో కొందరు స్వార్థపరులు వ్యక్తిగతంగా టార్గెట్ చేసి ఎన్ని ఇబ్బందులు పెట్టినా, కాంగ్రెస్ పార్టీని విడిచి పెట్టకుండా వారిని ఎదుర్కొంటూ రిజర్వేషన్ సహకరించక పోవడంతో ఉపసర్పంచ్ గా పార్టీ అధ్యక్షులుగా ఇందిరమ్మ కమిటీ సభ్యులుగా కొనసాగుతూనే నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి, వృద్ధులకు, మహిళలకు, యువకులకు, ప్రభుత్వం ద్వారా, మరియు స్వయంగా ఎంతో మందికి వివిధ రకాల సహాయ సహకారాలు అందించిన జున్ను కనకయ్య యాదవ్ ను, జమాల్ పురం గ్రామ ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించి తమ అభిమానాన్ని చాటుకున్నారు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి, ప్రమాదంలో గాయపడి ఉండి కూడా తన సేవలు కొనసాగించిన వ్యక్తిని, ఎవరెన్ని కుట్రలు పన్నినా అవకాశం వచ్చినప్పుడు ప్రజలు తమ గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటారని, ప్రజలు నేతల మాటలు కాకుండా చేతల్లో అభివృద్ధిని చేసి చూపించే నాయకులనే తమ ప్రతినిధిగా ఎన్నుకుంటారని జున్ను కనకయ్య యాదవ్ గెలుపుతో మరోసారి తేటతెల్లం అయ్యింది. ఈ సందర్భంగా ఆయన జమాల్ పురం గ్రామ ప్రజకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుయజేశారు. భవిష్యత్తులో, రాజకీయాలతో సంబంధం లేకుండా గతంలో తాను చేసిన సేవలు కొనసాగిస్తానని, ప్రజలకు మరింత సేవ చెయ్యడానికి స్వచ్చందంగా సేవచేసే కార్యకర్తలను, మరియు వ్యక్తులను గుర్తించి, త్వరలోనే వారితో ఒక కమిటీ ఏర్పాటు చేసి ప్రజలకు మరింత సేవలు అందిస్తూనే, అధికార కాంగ్రెస్, మరియు ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు సహకారంతో జమాల్ పురం గ్రామాన్ని ఉత్తమ గ్రామ పంచాయతీగా నిలపడానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు




**స్టేషన్ ఘన్ పూర్, డిసెంబర్ 15 ( జనం సాక్షి ) :** నాపై,నా కుటుంబంపై విమర్శలుచేస్తూ తీవ్ర పదజాలం తో దూషించినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల, ఎమ్మెల్యే కడియం శ్రీహరి పట్ల ఉన్న నమ్మకంతో నియోజకవర్గ ప్రజలు ఓటేసి మెజారిటీ సర్పంచ్ లను గెలిపించారాని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమా వేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొని మాట్లాడు తూ రెండు సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు పట్ల, ఎమ్మెల్యే కడియం శ్రీహరి చేస్తున్న అభివృద్ధి పట్ల నియోజకవర్గ ప్రజలు సంతృప్తిగా ఉన్నారని దానికి తోడు కాంగ్రెస్ పార్టీ కుటుంబసభ్యులందరూ కృషి చేశా రని, నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఏడు మండలాలలో రెండు విడుదలగా పంచాయతీ ఎన్నికలు జరిగినాయని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో143 గ్రామపంచాయతీలలో ప్రజలు ఆశీర్వదించి అత్యధికంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మద్దతు తెలిపారని తెలిపారు. అందులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు 94 మంది సర్పంచ్ లు ఎన్నికయ్యారని, ఇంకో 6 గురు ఇప్పటికే కాంగ్రెస్ రెబెల్స్ గా ఉన్నారని తెలిపారు.వాళ్ళు కూడా పార్టీ లోకి రావడానికి మాట్లాడుతున్నారని అన్నారు.పెద్ద పెద్ద గ్రామాలు అన్ని కాంగ్రెస్ పార్టీకే వచ్చాయని అన్నారు. ఈ గెలుపుతో మా బాధ్యత మరింత పెరిగిం దని, బాధ్యత పెరిగింది కాబట్టి ఇంకా జాగ్రత్తగా పని చేస్తూ నియోజకవర్గ అభివృద్ధి కొరకు నియోజకవర్గ సమస్యల పరిష్కారంకొరకు మరింత పట్టుదలతో పని చేయడం జరుగుతుందని తెలిపారు.గ్రామపంచాయతీ ఎన్నికలలో ఒకవైపు రాజయ్య, మరొకవైపు పల్లా రాజే శ్వర్ రెడ్డి గ్రామాల్లో ప్రచారం చేస్తూ చాలా దిగజారి మాట్లాడారని అన్నారు.వ్యక్తిగతమైన దూషణలు,వ్యక్తి గతమైన ఆరోపణలు చేశారని తెలిపారు.కాంగ్రెస్ ప్రభు త్వం పట్ల నమ్మకంతో ఓటేసి మెజార్టీ సర్పంచులను గెలిపించారని చెప్పారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి పార్టీలో రాజయ్యను జీరో చేయాలని చూస్తున్నాడని అన్నారు. రాజయ్య ఇప్పటికైనా కళ్ళు తెరిచి నన్ను తిట్టడం కాకుండా నీ పార్టీలో, నీపై ఎం జరుగుతుందో తెలుసుకోవాలని సూచించారు. నూత నంగా ఎన్నికైన సర్పంచ్ లను అందరిని కూడా ఈ నెల 18వ తేదీన నీడిగొండ సత్యసాయి కన్వెన్షన్ లో సన్మా నించుకొని గౌరవించుకుంటామని,వాళ్లకు మార్గనిర్దేశం కూడా చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్ర మంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జూలు కుంట్ల శిరీష్ రెడ్డి,నాయకులు బెలిదె వెంకన్న, బూర్ల శంకర్, సింగపురం వెంకటయ్య, కొల్లూరి శివ కుమార్, పురమాని రజాక్ యాదవ్, కొలిపాక సతీష్, చింత ఎల్లయ్య, తోట వెంకన్న, జీడి ప్రసాద్, బ్లాక్ కాంగ్రెస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వివిధ గ్రామాల సర్పంచులు,నాయకులు,కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ మాదిగ కుల సంఘం అధ్యక్షుడుగా వడ్లూరి వెంకటేష్



**స్టేషన్ ఘన్ పూర్, డిసెంబర్ 15 ( జన ం సాక్షి ) :** చిల్పూర్ మండల ంలోని ఫతే పూర్ గ్రామంలో ఎస్సీ మాదిగ కుల సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ మాదిగ సంఘం అధ్యక్షుడిగా (కులపెద్ద) వడ్లూరి వెంకటేష్ ను ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నిక అయిన వడ్లూరి వెంకటేష్ మాట్లాడుతూ మాదిగలు ఐక్యంగా ఉండి మన హక్కులను మనం కాపాడుకోవా లి అని అన్నారు. అంబేద్కర్ చెప్పిన విధంగా మాది గ లు రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలని అన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను సద్వినియో గం చేసుకోవాలని కోరారు.తన ఎన్నికకు సహకరించినకుల పెద్దలకు, కులసభ్యుల కుకృతజ్ఞతలు తెలిపారు.

## అమ్మాపురం గ్రామ ఉప సర్పంచ్ గా సిరిపాటి విశాల్



తొర్రూరు ,డిసెంబర్ 15 ( జనం సాక్షి) : అమ్మాపురం గ్రామ ఉప సర్పంచ్ గా బీజేపీ మండల ఉపాధ్యక్షులు సిరిపాటి విశాల్ ఎన్నికయ్యారు.ఈరోజు అమ్మాపురం గ్రామంలో గ్రామ పంచా యతీ వద్ద గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన ముద్దం సునితా వీరారెడ్డి గారి ఆద్వర్యంలో జరిగిన సమావేశంలో సిరిపాటి విశాల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈసంద్భంగా బీజేపీ తొర్రూరు రూరల్ మండలం అద్యక్షుడు గట్టు రాంబాబు మరియు బీజేపీ శ్రేణులు నూతనంగా గెలుపొందిన ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులను శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు గుండా సురేష్, పురాణపు బూబా మహేష్,గంధం యాకమ్మ,గంధం సైదులు, కిన్నెర శ్రీనివాస్, కిన్నెర శివాజీ, కిన్నెర రాజ్ కుమార్, సిరిపాటి వెంకటేష్, శ్రీరాములు తదితరులు.పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి నివారణకు కృషి చేయాలి

## క్షయ నివారణ అధికారి సుధాకర్ నాయక్



**బెల్లంపల్లి, డిసెంబర్ 15, (జనంసాక్షి)**క్షయ వ్యాధి నివారణకు అందరు కృషి చేయాలని జిల్లా క్షయ నివారణ అధికారి సుధాకర్ నాయక్ అన్నారు. సోమవారం బెల్లంపల్లి పట్టణంలోని కన్నాల బస్తీలో ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ వైద్య శిబిరం నిర్వహించారు. సోమవారం రోజు బెల్లంపల్లి పట్టణంలోని కన్నాలబస్తి లో ప్రధాన మంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణకై అవగాహన కల్పిస్తూ రెండు వారాలకు పైగా దగ్గు లక్షణాలు ఉంటే క్షయ వ్యాధిగా అనుమానించాలన్నారు. జిల్లాలోని ప్రతి ఆరోగ్య కేంద్రంలో వ్యాధి నిర్ధారణ తెమడ పరీక్షలు, ఎక్స్ రే పరీక్ష ఉచితంగా చేస్తున్నారన్నారు. క్షయ వ్యాధి నిర్ధారణ జరిగితే ఉచితంగా చికిత్స అందిస్తూ, చికిత్స పూర్తయ్యే వరకు ప్రతినెల 1000 చొప్పున పోషణ భత్యాన్ని ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. వ్యాధి నిరోధక శక్తి తక్కువ ఉన్నవారికి ఈ వ్యాధి తొందరగా వ్యాపిస్తుందని, అందుకు అన్ని రకాల పోషకాహారాలు దొరికే ఆహారాన్ని తీసుకోవడం ఉత్తమ మార్గం అన్నారు. సత్వరమే వ్యాధి నిర్ధారణ జరిగి చికిత్స ప్రారంభించి వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చన్నారు. తుంపర్ల ద్వారా ఒకరి నుంచి ఇంకొకరికి వ్యాప్తి చెందే ఈ వ్యాధి మద్యం సేవించే వారికి పొగాకు నమిలే వారికి సోకే ప్రమాదం ఎక్కువగా ఉంటుందన్నారు. వైద్య శిబిరంలో అవసరం ఉన్నవారికి అన్ని రకాల పరీక్షలు చేశారు. ఎక్స్ రే అవసరం ఉన్నవారికి 82 మందికి ఇంటి దగ్గరే పోర్టబుల్ ఎక్స్ రే ద్వారా ఎక్స్ రే తీశారు. ఈ కార్యక్రమంలో అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ సుచరిత, జిల్లా ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ సురేందర్, క్షయవ్యాధి సూపర్ వైజర్ శశికాంత్, టిబి హెల్త్ విజిటర్ వెంకటేష్, ఏఎన్ఎం రుబియ, స్నేహ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి పరీక్షల నిర్వహణ పారదర్శకంగా నిర్వహించాలి



**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**హనుమకొండ, ప్రతినిధి డిసెంబర్ 15 (జనం సాక్షి) :జాతీయ స్థాయి పరీక్షల నిర్వహణలో పారదర్శకంగా, మార్గదర్శకాలకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని జిల్లా స్థాయి సమన్వయ కమిటీ చైర్మన్/జిల్లా కలెక్టర్, శ్రీమతి స్నేహ శబరీష్ అన్నారు.సోమవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జె.ఈ.ఈ, (మెయిన్స్) 2026లో ఎన్.టి.ఏ నేషనల్ టెస్టింగ్ ఎజన్సీ నిర్వహించనున్న జాతీయ పరీక్షల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశంలో జాతీయ ఉమ్మడి ప్రవేశ పరీక్షల సంస్కరణపై ఉన్నత స్థాయి కమిటీ సమర్పించిన నివేదికకు అనుగుణంగా, ఎన్.టి.ఏ ద్వారా పరీక్షలను పారదర్శకంగా, సజావుగా, నిష్పక్షపాతంగా మరియు సురక్షితంగా నిర్వహించడానికి రాష్ట్ర మరియు జిల్లా అధికారులతో సంస్థాగత అనుసంధానాన్ని ఏర్పాటు చేయాలని నిర్దేశించినందున, జనవరి 2026లో మొదటి సెషన్ జనవరి 21 నుండి 30 వరకు, రెండవ సెషన్ ఏప్రిల్ 2 నుండి 9 వరకు నిర్వహించే జె. ఈ. ఈ. (మెయిన్) 2026 పరీక్షల కోసం హనుమకొండ (జిల్లా)లోని 4 పరీక్షా కేంద్రాల ఆడిట్ నిర్వహణకు క్షేత్రస్తాయిలో పర్యవేక్షించి నివేదికను సమర్పించలన్నారు. కమిటీ సభ్యులు పోలీసు శాఖ డి.సి.పి రవి, ఏసిపి నర్సింహారావు, ఎన్.టి.ఏచే నామినేట్ చేయబడిన జిల్లా నోడల్ అధికారి జవహర్ నవోదయ స్కూల్ వైస్ ప్రిన్సిపల్ శ్రీమతి కె. శ్రీమతి, జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.వి.గిరిరాజ్ గౌడ్, ఈడిఎమ్ శ్రీదర్, కలెక్టరేట్ పాలన అధికారి గౌరీశంకర్లు సమన్వయంతో జిల్లాకు సంబంధించి ఎన్.టి.ఏ అందించిన జాబితా ప్రకారం పరీక్షా కేంద్రాలను సందర్శించి సమగ్ర, భౌతిక అడిట్ నిర్వహించాలన్నారు. ఆడిట్ పూర్తయిన అనంతరం ఫీడ్బ్యాక్ ఫారమ్ సమర్పించాలన్నారు.

# పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి



## మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

**ఖానాపురం, డిసెంబర్ 15 (జనంసాక్షి):** మూడో విడత పంచాయతీ ఎన్నికల్లో గ్రామాలు మరింత అభివృద్ధి చెందడానికి టిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులకు సర్పంచులుగా పట్టం కట్టాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు.

సోమవారం ఖనాపురం మండలంలోని బుధరావుపేట, ధర్మారావుపేట, గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థుల ప్రచార కార్యక్రమంలో పాల్గొని అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని విస్తృత ప్రచారం చేశారు. టిఆర్ఎస్ పాలనలో గ్రామాలు అభివృద్ధి చెందాయని మాజీ ఎమ్మెల్యే పెద్ది అన్నారు. అనంతరం ఖానాపురం మండలం మంగళ వారి పేట, అశోక్ నగర్, మనుబోతులగడ్డ, బండమీదీ మామిడి తండా,చిలకమ్మ తండా అయోధ్యానగర్ గ్రామాలలో సర్పంచ్ ఎన్నికల ప్రచారం నిర్వహించి ఓటర్లను బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. చేసుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే పెద్ది ప్రసంగిస్తూ అశోక్ నగర్ గ్రామానికి రాష్ట్రస్థాయి విద్యాసంస్థ సైనిక్ స్కూల్,కళాశాల ఏర్పాటు చేసిన, రైతు వేదిక ,పల్లె దావకానాలు, అన్ని వీధులకు సిసి రోడ్లు ఏర్పాటు చేయడమైనదని ఆయన తెలిపారు. చిలకమ్మ తండా,బండమీది మామిడి తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి అభివృద్ధి చేసాను. గిరిజనులకు పోడు భూములకు పట్టాలు ఇచ్చిన%శీ%,గిరిజనేతరులకు సర్వే పూర్తిచేసిన,కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వాటిని ఆపిందని ఈ విషయం ఓటర్లు గమనించాలని పేర్కొన్నారు. మూడో విడతలో బిఆర్ఎస్ పార్టీకి అండగా నిలిచి సర్పంచ్ వార్డ్ మెంబర్లుగా గెలిపించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఒడిసిఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్మండల పార్టీ అధ్యక్షుడు ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీపీ, మాజీ జడ్పీటీసీ, మండల పార్టీ నాయకులు,క్లస్టర్ బాధ్యులు,మాజీ సర్పంచ్లు,మాజీ ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి




**స్టేషన్ ఘన్ పూర్, డిసెంబర్ 15 ( జనం సాక్షి )** : అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా స్టేషన్ ఘనపురం మున్సిపాలిటీ పరిధి,లోని శివునిపల్లి లోని ఆర్యవైశ్య సంఘం, ఐ వి ఎఫ్, వాసవిక్లబ్ వనిత ప్లాటినం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతి థిగా హాజరైన ఆర్యవైశ్య సంఘం జిల్లా ప్రధాన కార్య దర్శి గన్ను నర్సింహులు సోమవారం పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా గన్ను నర్సింహులు మాట్లా డుతూ ఆనాడు ఉమ్మడి ప్రత్యేక రాష్ట్ర సాధనకు పొట్టి శ్రీరాములు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్ర మంలో గన్ను కళావతి, జిల్లా రాములు, సరాబు ఆంజ నేయులు, యాద శ్రీనివాస్,నూక సందీప్, రేవూరి శ్రీనివాస్, నాగబండి వెంకట్రాంనర్సయ్య, పాలకుర్తి శ్రీని వాస్, కౌడ గందె ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# గుర్రప్ప తండ పంచాయితీలో బిఆర్ఎస్ పార్టీ లోకి భారీ చేరికలు



**మరిపెడ డిసెంబర్ 15 (జనంసాక్షి) :**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలో గుర్రప్ప తండా గ్రామపంచాయతీ లో కాంగ్రెస్ పార్టీ కి చెందిన హలవత్ శంకర్ నాయక్ సమక్షంలో 150 మంది కార్యకర్తలతో బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. కాంగ్రెస్‌ను వీడిన హలవత్ శంకర్ కార్యకర్తలను ను గులాబీ కండువా కప్పి మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ.. ఈరోజు దేశంలో ఎక్కడ జరగనటువంటి అభివృద్ధి మన రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు తప్ప ఇంకా ఏమీ కనబడడం లేదని కాంగ్రెస్ వచ్చి రెండు సంవత్సరాలు అయినా కూడా అభివృద్ధి పనులు మాత్రం కాలేదని మళ్లీ పంచాయతీలు అభివృద్ధి చెందాలంటే బిఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యమవుతుందని అందుకే బిఆర్ఎస్ పార్టీ లో చేరుతున్నామని అన్నారు. అనంతరం మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి రాష్ట్రంలో రైతులను రాజు చేశారని, ప్రతి ఇంటి ఆడబిడ్డ పెళ్లికి ఒక లక్ష పదహారు వేళ రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం కల్యాణ లక్ష్మీ పథకం ద్వారా ఇచ్చారని. ప్రతి ఒక్క రైతుకు రైతుబంధు 57 సంవత్సరాలు దాటినా ప్రతి ఒక్కరికి పింఛన్లు మంజూరు చేసామని, మిషన్ భగీరథ వల్ల ప్రతి ఒక్క గిరిజన తండా లకు నీళ్ళు ఇచ్చామని చెప్పారు. 500 జనాభా కల్గిన తండాలను గ్రామపంచాయతీలు గా చేశారని కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి స్థానిక డోర్నకల్ ఎమ్మెల్యే ఎటువంటి అభివృద్ధి చేయకుండా ఏక్కడ కూడా అభివృద్ధి పనులకు కనీసం శంకుస్థాపనలు కూడా చేయలేదని కాంగ్రెస్ పార్టీ తులం బంగారం మహాలక్ష్మి పథకం 4000 పెన్షన్ రైతుబంధు 15000 ఇలాంటి మాయమాటలతో చెప్పి తెలంగాణలో అధికారంలోకి వచ్చారని ఇచ్చిన హామీలను కూడా ప్రజలకు ఇవ్వలేకపోతున్నారని మళ్లీ ప్రజలు తెలుసుకొని బిఆర్ఎస్ పార్టీ కోసం ఎదురుచూస్తున్నారని ఈ మార్పు అందరిలో రావాలని మళ్లీ కెసిఆర్ పాలన వస్తుందని బిఆర్ఎస్ పార్టీలోకి వచ్చిన అందరికీ ఆహ్వానం పలుకుతూ రేపు జరగబోయే పంచాయతీలో బీర్ఎస్ అభ్యర్థిని తప్పకుండా గెలిపించుకోవాలని వారు అన్నారు కార్యక్రమంలో తండావాసులు కార్యకర్తలు పాల్గొన్నారు .

# గ్రామన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కృషి చేస్తా

## సర్పంచ్ గుగులోతు లక్ష్మీ ఉమ్లా నాయక్



**స్టేషన్ ఘన్ పూర్, డిసెంబర్ 15 ( జనం సాక్షి )** :ప్రజలందరి సహకారంతో గ్రామాన్ని అన్ని విధాల అభి వృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కృషిచేస్తానని గ్రామ నూతన సర్పంచ్ గుగులోతు లక్ష్మీ ఉమ్లా నాయక్ అన్నారు.చిల్పూర్ మండలంలోని ఫతే పూర్ గ్రామంలో నూతన సర్పంచ్ గుగులోతు లక్ష్మీ ఉమ్లా నాయక్ సోమవారం జనం సాక్షి తో మాట్లాడు తూ పార్టీలకు అతీతంగా అందరినీ కలుపుకు పోయి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని అన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ డాక్టర్ కడియం కావ్య నాయకత్వంలో గ్రామంలో నెలకొని ఉన్న సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు.ప్రజలందరి సహకారం ఉంటే నే గ్రామం అన్నివిధాల అభివృద్ధిచెందుతుందని అన్నా రు.తననుఆ శీర్వదించి గెలిపించిన ప్రజలందరికీ ప్రత్యే క కృతజ్ఞతలు తెలిపారు.

## చివరి రోజు కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం

### కాంగ్రెస్ సర్పంచి అభ్యర్థి మహమ్మద్ సిరాజుద్దీన్



**మరిపెడ డిసెంబర్ 15 (జనంసాక్షి)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని చిల్లంచర్ల గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా చిల్లంచర్ల గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి మహమ్మద్ సిరాజుద్దీన్ చివరి రోజు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి సిరాజుద్దీన్ మాట్లాడుతూ లేడీస్ పర్స్ గుర్తుకు గుర్తు ఓటు వేసి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గడపగడప ఇల్లు తిరిగి కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహిస్తున్నారు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ను ప్రజలకు వివరిస్తూ,సంక్షేమ పథకాలు చూసి అభివృద్ధిని చూసి ఓటు వేయాలని,అభివృద్ధి చేయడానికి సిద్ధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఎమ్మెల్యే ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్నారని, ప్రతి పేదవాడికి ఇంటింటికి చేరే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తుందని, కాబట్టి అభివృద్ధిని చూసి ఓటు ఓటు వేయాలని ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ఆత్మకూరులో చల్లా ధర్మారెడ్డి వ్యాఖ్యలపై రాజకీయ దుమారం

### మహిళలు, గ్రామ ప్రజలపై అవమానమంటూ తీవ్ర ఆగ్రహం



**ఆత్మకూర్, డిసెంబర్15 (జనం సాక్షి):**ఆత్మకూరు మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చేసిన వ్యాఖ్యలు తీవ్ర రాజకీయ దుమారానికి దారితీశాయి. గ్రామ ఆడబిడ్డలు ఎదుటే "సిగ్గు శరం" వంటి మాటలు ఉపయోగిస్తూ ఆత్మకూరు ప్రజలను అవమానించేలా మాట్లాడారని స్థానికులు, నాయకులు తీవ్రంగా తప్పుబడుతున్నారు. మహిళల గౌరవాన్ని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బీసీ బిడ్డగా సర్పంచ్‌గా గెలిచి ఆత్మకూరు గ్రామాన్ని జాతీయస్థాయిలో గుర్తింపు పొందేలా అభివృద్ధి దిశగా నడిపించిన పర్వతగిరి రాజుపై గతంలో చల్లా ధర్మారెడ్డి వ్యవహరించిన తీరును ప్రజలు గుర్తు చేస్తున్నారు. అప్పట్లో ఎమ్మెల్యేగా ఉన్న ధర్మారెడ్డి, సర్పంచ్ పర్వతగిరి రాజును మూడుసార్లు సస్పెండ్ చేయించడం, అనేక కేసుల్లో ఇరికించడం ద్వారా అభివృద్ధిని అడ్డుకున్నారనే ఆరోపణలు మళ్లీ తెరపైకి వచ్చాయి. అప్పట్లో ప్రజాసేవ చేస్తున్న సర్పంచ్ రాజును వేధించిన వ్యక్తి, ఈరోజు ఏ ముఖం పెట్టుకుని వచ్చి ఆత్మకూరు ప్రజలను అవమానిస్తున్నాడు?" అంటూ గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. ప్రజల తీర్పుతోనే గతంలో ధర్మారెడ్డి ఓటమి పాలయ్యారన్న విషయాన్ని ఆయన మరిచిపోయారా? అనే వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి.ఇక మరోవైపు, నీతి నిజాయితీలకు ప్రతీకగా, మచ్చలేని పేదల నాయకుడిగా పర్వతగిరి మహేశ్వరి- రాజు పేరును స్థానికులు ప్రస్తావిస్తున్నారు. ఆయనపై ఎన్ని నిందలు వేయాలని ప్రయత్నించినా, ప్రజల్లో ఉన్న ఆదరణను తగ్గించలేరని, అలాంటి ప్రయత్నాలే చివరికి ధర్మారెడ్డి, ఆయన పార్టీ రాజకీయంగా కనుమరుగయ్యే పరిస్థితికి దారికి తీస్తున్నాయంటూ విమర్శలు వినిపిస్తున్నాయి.

## మూడవ విడత పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

**ఆత్మకూరు, డిసెంబర్ 15 (జనం సాక్షి):** ఆత్మకూరు మండలంలోని మూడవ విడతలో రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించబడుచున్నవి. ఇట్టి ఎన్నికల నిర్వహణలో 16 మంది గ్రామపంచాయతీ రిటర్నింగ్ అధికారులు, నలుగురు జోనల్ అధికారులు, నలుగురు రూట్ ఆఫీసర్లు, నలుగురు మైక్రో అబ్జర్వర్లు, 182 మంది పోలింగ్ అధికారులు, 254 మంది సహాయక పోలింగ్ అధికారులు ఎన్నికల నిర్వహణకు 12 బస్సులను వినియోగించనున్నారు. మండల ప్రత్యేక అధికారి సహాయ జిల్లా ఎన్నికల అధికారి ఎంపీడీవో ఆత్మకూరు శ్రీనివాస్ రెడ్డి పాల్గొనుచున్నారు.

# మూడో విడత ఎన్నికలకు పటిష్ట బందోబస్తు

### జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జిల్లాలో మూడో దశ ఎన్నికలకు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తెలిపారు. కాటారం సబ్ డివిజన్ పరిధిలో 17న జరగనున్న మూడో విడత పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, శాంతియుత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టిందని, కాటారం సబ్ డివిజన్‌లోని మహాదేవపూర్, కొయ్యూరు, కాటారం, ముత్తారం మండలాల్లో పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలింగ్ పూర్తయ్యే వరకు ఎలాంటి ఎన్నికల సభలు, సమావేశాలు, ఇంటింటా ప్రచారం, లౌడ్‌స్పీకర్ల వినియోగం, ర్యాలీలు, బైక్ ర్యాలీల నిర్వహణ పూర్తిగా నిషేధించబడిందన్నారు. పోలింగ్ కేంద్రాల 100 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుంపులుగా చేరడం పూర్తిగా నిషేధమని తెలిపారు. అలాగే పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో ప్రచారం చేయడం, ఓటర్లను ప్రలోభపెట్టే చర్యలకు పాల్పడటం నిషేధమన్నారు. అభ్యర్థులు పోలింగ్ కేంద్రానికి 200 మీటర్లకు వెలుపల ఒకే ఒక్క సహాయక బూత్‌ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పోలింగ్ స్టేషన్ ప్రాంగణంలో లేదా 100 మీటర్ల పరిధిలో మొబైల్ ఫోన్లు తదితర ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగానికి అనుమతి లేదని స్పష్టం చేశారు.అక్రమ మద్యం రవాణా, నిల్వ లేదా విక్రయాలకు పాల్పడిన వారిపై, అలాగే మద్యం, డబ్బు లేదా ఇతర ప్రలోభాలు పంపిణీ చేసిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో అలజడులు సృష్టించేందుకు ప్రయత్నించినా, సామాజిక మాధ్యమాల్లో తప్పుడు లేదా విద్వేషపూరిత ప్రచారాలు నిర్వహించినా, అటువంటి వారిపై కేసులు నమోదు చేసి, అవసరమైతే షీట్ కూడా ఓపెన్ చేయడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ ముగిసిన అనంతరం విజయోత్సవ ర్యాలీలు, సంబరాలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని ఆయన పేర్కొన్నారు.

**చెక్‌పోస్ట్‌ను తనిఖీ చేసిన ఎస్పీ**

మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కాళేశ్వరం అంతర్‌రాష్ట్ర చెక్‌పోస్ట్‌ను భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ సందర్శించి, తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా చెక్‌పోస్ట్ వద్ద చేపడుతున్న వాహన తనిఖీలు, అనుమానాస్పద వ్యక్తుల పర్యవేక్షణ, ఎన్నికల నియమావళి అమలు తీరును పరిశీలించారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అంతర్‌రాష్ట్ర సరిహద్దుల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల సమయంలో అక్రమ రవాణా, నగదు, మద్యం తరలింపును అడ్డుకునేందుకు నిరంతర తనిఖీలు కొనసాగించాలని సూచించారు. జిల్లాలో శాంతిభద్రతలు భంగం కలగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ తెలిపారు.

## ముల్కనూర్ కో-ఆపరేటివ్ సొసైటీని సందర్శించిన వాగ్దేవి కళాశాల విద్యార్థులు




**వరంగల్ ఈస్ట్, డిసెంబర్ 15( జనం సాక్షి** )నగరం లోని బొల్లికుంట వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల ఎంబీఏ విద్యార్థులు విస్తృత సమూహం తమ విద్యా ప్రయాణంలో భాగంగా సోమవారం హనుమకొండ జిల్లా, భీమదేవరపల్లి మండలం, ముల్కనూర్ కో-ఆపరేటివ్ సొసైటీ, మహిళ కో-ఆపరేటివ్ డైరీని సందర్శించారు. ఈ పర్యటన విద్యార్థులకు సహకార సంస్థల నిర్వహణ, వ్యవసాయం మరియు డైరీ పరిశ్రమలపై అవగాహన పెంచడం కోసం ఏర్పాటు చేయబడింది. ముల్కనూర్ కో-ఆపరేటివ్ సొసైటీ పరిపాలకుల సంస్థ, స్థాపన, అభివృద్ధి, వ్యవసాయ మద్దతు, ఆర్థిక ఫలితాల పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మహిళల ముల్కనూర్ కో-ఆపరేటివ్ డైరీ ని కూడా సందర్శించారు. అక్కడ విద్యార్థులు మహిళల ఆధ్వర్యంలో సాగుతున్న డైరీ ఉత్పత్తి, పాల సేకరణ, మార్కెటింగ్ విధానాలను తెలుసుకున్నారు. మహిళలు ఆత్మనిర్భరంగా వ్యవహరిస్తూ ఈ రంగంలో విజయాలను సాదించడాన్ని విద్యార్థులు ప్రశంసించారు. ఈ పర్యటన విద్యార్థులలో సహకార సంస్థల వ్యాపార నిర్వహణ సామాజిక బాధ్యతలు, వ్యాపార అభివృద్ధి పై సమగ్ర అవగాహన పెంచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె ప్రకాష్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టి తిరుపతిరావు, హెచ్ఓడి డాక్టర్ వై భాస్కరరావు లు ఉపాధ్యాయులను, విద్యార్థులను ప్రశంసించారు. ఈ పర్యటనలో కో-ఆర్డినేటర్ డాక్టర్ కేసి రెడ్డి వేణు, ఉపాధ్యాయ బృందం డాక్టర్ వి రాంచందర్ రావు, ఎస్ శైలజ, ఎస్ కళ్యాణ్ పాల్గొన్నారు.

## గ్రేటర్ వరంగల్ నగరాన్ని బిచ్చగాళ్ల రహిత నగరంగా తీర్చిదిద్దాలి



**వరంగల్ ఎంజీఎం, డిసెంబర్ 15(జనంసాక్షి):**గ్రేటర్ వరంగల్ నగరంలో బిచ్చగాళ్లు లేకుండా చర్యలు తీసుకోవాలని, ఇందుకు నగరవ్యాప్తంగా సమగ్ర సర్వే నిర్వహించి గుర్తించిన వారిని స్మైల్ కేంద్రంలో చేర్పించాలని వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు.సోమవారం భీమారంలో జిడబ్ల్యూ ఎంసీ ఆధ్వర్యంలో హెల్త్ కేర్ సొసైటీ ఎన్‌జీఓ ద్వారా నిర్వహిస్తున్న స్మైల్ కేంద్రాన్ని మేయర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కేంద్రంలో అందుతున్న వసతులు, భోజనం, వైద్య సేవలు, పునరావాస చర్యలను మేయర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.నగరంలో బిచ్చగాళ్లు, బాల కార్మికులు, వృద్ధులు తదితరులను గుర్తించి వారిని కనీసం మూడు నెలల పాటు స్మైల్ హోమ్‌లో ఉంచి, ఆ తరువాత వారికి స్థిరమైన జీవనోపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని మేయర్ సూచించారు. పిల్లలను పాఠశాలల్లో చేర్పించడం, వృద్ధులను వృద్ధాశ్రమాల్లో చేర్చడం ద్వారా సమాజంలో గౌరవప్రదమైన జీవితం కల్పించాలన్నారు.ఈ కార్యక్రమం విజయవంతంగా అమలయ్యేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని, నగరాన్ని సామాజిక బాధ్యతతో కూడిన, మానవీయ నగరంగా తీర్చిదిద్దాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, ఉప కమిషనర్ సమ్మయ్య, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, మెప్మా టిఎంసీ రమేష్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# మూడో దశ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

- **జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**నర్సంపేట, డిసెంబర్15 (జనంసాక్షి):** 3వ దశ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పొరపాట్లకు తావు లేకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని, ఎన్నికల విధుల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. సోమవారం నర్సంపేట ఎంపిడిఓ కార్యాలయంలో మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా మండల ప్రత్యేక అధికారి, తహసిల్దార్, ఎంపీడీవో, ఎంపీఓ, జోనల్ ఆఫీసర్స్, ఆర్వోలు, మండల అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంలలో కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికలను పకడ్బందీగా, పారదర్శకంగా, నిబంధనలు పాటిస్తూ ఎన్నికల విధులు నిర్వహించాల్సిన అవసరాన్ని అధికారులు గుర్తుంచుకోవాలని సూచించారు.ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన బాధ్యతలను సమయానికి పూర్తి చేసేలా పోలింగ్ డే రోజున ఎలాంటి పొరపాట్లు తలెత్తకుండా ప్రణాళిక ప్రకారం ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో ఎన్నికల సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని , అధికారులు విధులకు గైహాజరైతే చర్యలు తీసుకుంటామని, పోలింగ్ సిబ్బంది చెక్ లిస్ట్ ప్రకారం ఓటింగ్ మెటీరియల్ క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని అన్నారు.సర్పంచ్, వార్డు మెంబర్ బ్యాలెట్ పేపర్స్ క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణ కౌంటింగ్ పూర్తయిన వెంటనే సిబ్బంది జాగ్రత్తగా సీల్ వేసి సామాగ్రిని డిపాజిట్ చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. సమస్యాత్మకమైన ప్రాంతాలలో వెబ్ కాస్టింగ్, మైక్రో అబ్జర్వర్ల ద్వారా ఎన్నికల సరళిని పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. 3వ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బంది మంగళవారం ఉదయం 10 గంటల వరకు పంపిణీ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పంపిణీ. కేంద్రాల్లో మెటీరియల్ తీసుకున్న సిబ్బంది కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకుని 17వ తేదీన ఉదయం 7 గంటల నుండి పోలింగ్ ప్రక్రియ ప్రారంభించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పోలింగ్ ఉదయం 7 గంటల నుండిమధ్యాహ్నం ఒంటి గంట వరకు జరుగుతుందని తెలిపారు. తదుపరి ఖచ్చితంగా మధ్యాహ్నం 2 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించాలని ఆదేశించారు. అన్ని పోలింగ్కేంద్రాలలో వీల్ చైర్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కౌంటింగ్ పూర్తి అయిన వెంటనే సాధారణ ఎన్నికల పరిశీలకుల అనుమతితో డిక్లర్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, ఆర్డిఓ ఉమారాణి, సుమా, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, డిబిసిడివో పుష్పలత, డి ఎస్ సి డి వో భాగ్యలక్ష్మి,మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు ఎంపీడీవోలు, ఎంపీఓలు, జోనల్ ఆఫీసర్స్, ఆర్వోలు, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనుల్లో కదలిక

అధికారులు బాధిత రైతులకు చెప్పడం జరిగింది. ఈ విషయాన్ని గ్రహించి రైతులు ముందుగా డివిజనల్ స్థాయిలో ఉన్న పరిహారం పొందిన తరువాత మరోమారు కలెక్టర్ కు అరేబిట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకుని పరిహారం పొందాలని అధికారులు అప్పట్లో సూచించగా, రైతులు దానికి కట్టుబడి తమ భూములను అప్పగించారు.

**కాల్వపల్లి శివారులో కొనసాగుతున్న పనులు**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాల్వపల్లి శివారు మానేరువాగు సమీపంలో హైవే రోడ్డు పనులు కొనసాగుతున్నాయి. గత ఆరేళ్లుగా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న పనులు ఇటీవలె ప్రారంభం కావడంతో ఈ ప్రాంత వాసులకు ఊరటను కలిగిస్తుంది. కాల్వపల్లి మానేరువాగు ఒడ్డున గత కొద్దిరోజులుగా పనులు సాగుతున్నాయి. యంత్రాలతో చెట్లను తొలగించి, చదును చేశారు. లారీలతో మట్టి పోయించి, రోడ్డు పనులను చేపట్టారు. గత కొద్దిరోజులుగా ఈ ప్రాంతంలో హైవే పనులు జరుగుతుండడంతో ఈ ప్రాంత వాసులు ఊరట చెందుతున్నారు.

## ఆత్మకూరును ఆదర్శంగా అభివృద్ధి చేసే అవకాశం నాకు ఇవ్వండి

అందిస్తా నన్ను చూసి నా మాట మీద నమ్మకం తోటి ఓట్లు వేసి పర్వతగిరి మహేశ్వరి ని గెలిపించాలని కూడా చైర్మన్ వెంకట్రం రెడ్డి అన్నారు. ఎవరికి అవసరమొచ్చినా మీ కుటుంబ సభ్యునిగా ఉండి ఆత్మకూర్‌కు కావాల్సిన ఇందిరమ్మ గృహాలు, గీతా నేత కార్మికులకు వితంతువులకు వృద్ధులకు త్వరలోనే కొత్త పింఛన్లు ఇప్పిస్తానన్నాడు. పార్టీ కోసం పనిచేసే నేతల అందరికీ పదవులు కూడా అందించే విధంగా చూస్తానని గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి అక్రమాలు ప్రజలకు తెలియజేసి భారీ మెజార్టీతో మహేశ్వరిని గెలిపించాలని సూచించారు.

## చిట్యాలలో పునఃప్రారంభమైన ప్రసూతి వైద్య సేవలు



**చిట్యాల, డిసెంబర్ 15 (జనంసాక్షి) :** చిట్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ అస్పత్రిలో ప్రసూతి వైద్య సేవలు తిరిగి పునఃప్రారంభం అయ్యాయాని అస్పత్రి సూపరింటెండెంట్ డా. అల్లాడి శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. పరిసర ప్రాంతాల ప్రజలు ఈ సేవలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అస్పత్రిలో పిల్లల వైద్య నిపుణులు, గైనకాలజిస్ట్, డ్యూటీ డాక్టర్స్ కూడా అందుబాటులో ఉంటారని తెలిపారు.

## బాండ్ పేపర్ ప్రతులు ఇంటింటికి పంపిణీ

**చెన్నారావుపేట, డిసెంబర్ 15 (జనం సాక్షి):** గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తనను ఆశీర్వదించి గెలిపించండని కోరుతూ సర్పంచ్ అభ్యర్థి వినూత్న ప్రచారాన్ని చేపట్టిన సంఘటన మండలంలోని పాత ముగ్ధంపురం గ్రామంలో సోమవారం వెలుగులోకి వచ్చింది. ఇదే గ్రామానికి చెందిన నను మాస కరుణాకర్ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో నిలిచాడు. ప్రచారం ముగింపు చివరి రోజున తాను సర్పంచ్ గా గెలిచాక గ్రామంలో చేపట్టబోయే అభివృద్ధి పనులకు సంబంధించిన వాటిని బాండ్ పేపర్ (స్టాంపు కాగితం) పై రాసి సంతకం చేసిన జిరాక్స్ ప్రతులను ఇంటింటికి తిరిగి పంపిణీ చేశాడు.



## ఫకీరా తండాలో విజయ ర్యాలీ ఉద్రిక్తతకు దారి

- **16 మందిపై కేసు**

**నర్సింహులపేట, డిసెంబర్ 15 (జనం సాక్షి):** నర్సింహులపేట మండలంలోని ఫకీరా తండాలో సోమవారం మధ్యాహ్నం విజయ ర్యాలీ ఉద్రిక్తతకు దారి తీసింది. ఫకీరా తండాకు చెందిన లంబాడా తెగకు చెందిన రైతు భుక్య లాలు (32) తన భార్యతో కలిసి ఇంటి ముందు నిలబడి ఉన్న సమయంలో, సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థి అనుచరులు డీజే సిస్టమ్‌తో ర్యాలీగా వెళ్లారు. అనంతరం, ఎన్నికల ఫలితంపై అసంతృప్తిగా ఉన్న లాలు దంపతులను గుర్తించిన ఆ 16 మంది, వారిని దూషించి రాళ్లతో దాడికి పాల్పడి గాయపరిచినట్లు లాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా 16 మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు.

## వెలిశాలలో సర్పంచ్ వార్డు సభ్యులకు ఘన సన్మానం



**టేకుమట్ల, డిసెంబర్ 15 (జనంసాక్షి):** టేకుమట్ల మండలంలోని వెలిశాల గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్, వార్డు సభ్యులకు స్థానికులు ఘనంగా సన్మానం చేశారు. వెలిశాల గ్రామంలో ఏకగ్రీవ సర్పంచిగా బొడ్డు తిరుపతి ఎన్నిక కాగా, ఏడు వార్డు సభ్యులు కూడా ఏకగ్రీవం అయ్యాయి. అయితే ఫస్ట్ వార్డులో ఏకగ్రీవం కాకపోవడంతో ఆ ఒక్క వార్డు కోసం ఆదివారం ఎన్నిక అనివార్యమైంది. ఈ ఎన్నికలో జంగపెల్లి సారయ్య ఎన్నికయ్యారు. అనంతరం 8 మంది వార్డు సభ్యుల్లో ఎండి అఫ్జల్ ను ఉపసర్పంచ్ గా ఎన్నుకున్నారు. పంచాయతీ పాలకవర్గం ఎన్నికైన సందర్భంగా ఏకగ్రీవానికి కృషిచేసిన టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, స్థానిక సర్పంచ్ బోర్డు తిరుపతి, ఉప సర్పంచ్ ఎండి అఫ్జల్ తో పాటు వార్డు సభ్యులందరికీ స్థానికులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పోతుగంటి శ్యామల, జంగపెల్లి సారయ్య, బోయిని శ్రీజ, గంధం కిష్టయ్య, జంగపెల్లి తిరుమల, చేర్ల శంకర్, పోతుగంటి శారదతో పాటు గ్రామంలోని ముఖ్య నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## చందర్ రావును అధిక మెజార్టీతో గెలిపించండి

- **గురిజాల అభివృద్ధికి తోడ్పడుతా**
- **మూడు నెలల్లో పంచాయతీ భవనం పూర్తి చేస్తా**
- **ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**



**నర్సంపేట, డిసెంబర్ 15 (జనం సాక్షి):** మూడో దశ పంచాయితీ ఎన్నికల్లో గురిజాల గ్రామము నుండి బండారి చందర్ రావును అధిక మెజార్టీతో గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు.. సోమవారం మండలంలోని గురజాల గ్రామంలో పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన బండారి చంద్రరావు ప్రచార సభలో గజ్జి రాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ గ్రామంలో నిలిచిపోయిన పంచాయితీ భవనాన్ని వెంటనే నిధులు కేటాయించి మూడు మాసాల్లో పూర్తి చసేలా చర్యలు చేపడతానని సమావేశంలో ఓటర్లకు హామీ ఇచ్చారు. గ్రామంలోని సిసి రోడ్లకు 25 లక్షల రూపాయలు కేటాయించాలని అవసరం మేరకు నిధులు కేటాయించి సిసి రోడ్లు పూర్తి అయ్యేలా చర్యలు చేపడతామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు దేవాలయానికి కాంపౌండ్ వాల్ పశువుల దవఖానకు భవన నిర్మాణం కోసం కృషి చేస్తానని అన్నారు పంచాయతీ ఎన్నికల్లో చంద్రరావుకు అండగా నిలిచి గ్రామం నుండి పూర్తిస్థాయిలో మెజార్టీ ఇవ్వాలని కోరారు.

## 3వ దశ గ్రామ పంచాయతీ ఎన్నికలకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలి

మైక్రో అబ్జర్వర్ పరిశీలనలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బంది ఉదయం 10 గంటల వరకు పంపిణీ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. 17వ తేదీ ఉదయం ఏడు గంటల నుండి పోలింగ్ ప్రక్రియ ప్రారంభించే వేల అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పోలింగ్ ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అధికారులకు ఆదేశించారు. అన్ని పోలిక్ కేంద్రాల్లో వీల్చరు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రెండు గంటలకు ప్రారంభం కావలసిన ఓట్ల లెక్కింపు ఆలస్యం జరిగితే తెలియజేయాలని అన్నారు. ఆలస్యానికి కారణాలు తెలియజేస్తే ఎన్నికల సంఘానికి తెలియజేయాల్సి ఉంటుందని తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియ పూర్తయిన వెంటనే సాధారణ ఎన్నికల పరిస్థితి అనుమతితో డిక్లర్ చేయాలని తెలిపారు. ప్రజలందరూ ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా గ్రామ అభివృద్ధి కోసం తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్, ఎంపిడివో, ఎంపివో, జోనల్ ఆపిషర్స్, ఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రంగసాయిపేటలో వైభవంగా అయ్యప్ప నగర సంకీర్తన



**వరంగల్ ఈస్ట్, డిసెంబర్ 15 (జనం సాక్షి) :** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని రంగసాయిపేటలో సోమ వారం సాయంత్రం అయ్యప్ప నగర సంకీర్తన కార్యక్రమం అయ్యప్ప సేవా పరపతి సంఘం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు స్వామివారి చిత్రపటాన్ని ఎంతో భక్తి శ్రద్ధలతో భజనలతో ఊరేగించారు. రంగసాయిపేట మహంకాళి దేవాలయం నుండి పురవీధుల గుండా అయ్యప్ప స్వామి ఊరేగింపు జరుగుతున్న సమయంలో మహిళలు భక్తులు మంగళహారతులు పట్టారు. ఈ సందర్భంగా అయ్యప్ప సేవా పరపతి సంఘం అధ్యక్షులు కొల్లూరు యోగానంద్ మాట్లాడుతూ ఈనెల 17న బుధవారం ఉదయం 17వ సారి అయ్యప్ప మహా పడిపూజను స్థానిక శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా పరపతి సంఘం అధ్యక్షులు కొల్లూరు యోగానంద్, అయ్యప్ప స్వాములు కత్తి ఎల్లా గౌడ్, బజ్జురి వీరేశం, గంద్రాతి కుమార్ , కొండ్రెడ్డి నవీన్ రెడ్డి, నంద రమేష్, హనుమాన్ల రమేష్, దేవలపల్లి మధు, గుంట శ్రీధర్, శంకేష్ శ్రీనివాసమూర్తి, మిట్టపల్లి కపిల్, బూర రవి గౌడ్, పాల రంజిత్, సోమ మనోహర్, పార్వతి శంకర్, బజ్జోరి ప్రభాకర్, దామెర కొండ కర్ణాకర్, పోకల ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.